# ఉదయం లేని రాత్రి



ఓ స్త్రీమూర్తి శీలాన్ని కొనాలని ఇద్దరు యువకులు పందెంకట్టారు. ఎవరు గెలిచారు?


## మోహన రావు దురికి

(తొలి తెలుగు అంతర్జాతీయ రచయిత)


నవల

# మొదటి పర్వం

వెన్నెలకు ప్రాణమొస్తే
అది మంచుముక్కలలో కలిస్తే
మెర్క్యురీ మెరుపులు దానికి తోడైతే
జనించే అరుదైన అందమై ఈ కన్నెతార
కోటి తారల వెలుగు ఆమె
సృష్టికర్త తన సృజనాత్మకతను
ఈలోకానికి ఒకేచోట చూపాలనీ
యుగాల తరబడి శ్రమించి సృష్టించిన
అపురూప అందమిది
ఆ మాటకొస్తే స్త్రీ అందానికి చివరి మజిలీగా
ఓ కొలత బద్దలా
సృష్టించబడినదే ఈ కన్నెతార!

నైలూ నది ఒంపులను, సొంపులను అరువు తెచ్చుకున్న ఆమె స్నానం చేస్తోంది. ఆమె అందాలను సుతారంగా ముద్దాడిన నీటి నింధువులు హాయిగా జారుకుంటున్నాయి. సబ్బుతో ఆమె తన చాటు మాటు అందాలను సాన పడుతోంది. మెరుగులు దిద్దుతోంది. తన కోసం కాదు – తనను వలచిన "రత్నంబాబు" కోసం. అవును.

రత్నం చిలిపిగా కన్ను గీటుతూ "రాత్రికి నా గదికి రావే" అన్నాడు. అతనికి ఆమె స్నేహితురాలు కాదు. అతను ప్రియుడు కాదు – అమె ప్రేయసీ కాదు. అతను మగాడు – ఆమె అడది. అంతే! ఆ సందర్భం అలాంటిది.

అది 1980లో మొదలైన ఓ ప్రేమకథ.....

★★★

పండు వెన్నెల లాంటి పదిహేను సంవత్సరాల తార చేతిలో సంచి పట్టుకుని అమావాస్య చీకటిలో ఊరు చివర్లో ఉన్న చలం చిల్లర కొట్టుకు వెళ్లింది.

ఆమె లేత చిగురుటాకు మొగ్గ అందాలకు చలం కన్ను చెదిరింది. అప్పుడేతొంగి చూస్తున్న ఆమె గుండె బిగువులను ఒదిగి ఉండమన్నట్లు జానెడు జాకెట్టు బంధించింది. బొడ్డు కిందికి జారిన లంబాడి సంప్రదాయ ప్రాక్ లోంచి లేత తొడలు కరగపెట్టిన బంగారం ద్రవం మెరుపులా తళుక్కుమన్నాయి.

అతనిలో కామం ఒళ్లు విరిచింది. ఆ కామాంధుడి కళ్ళు, ఒళ్ళు జిగేలు మన్నాయి.

ఆమె దీనంగా "బాబుగారు. మా అయ్యా గోదావరి ఒడ్డున ఇసుక ఎత్తుతారు. సంకర్ నాయక్. మీకాడే సరుకులు కొంటారు. నాలుగు రోజులుగా జ్వరంతో అల్లాడుతూ కూలీకి పోలా. ఐదు కిలోల బియ్యం, పప్పు, ఉప్పు అరువిత్తే వచ్చేవారం తీఱుత్తాను బాబుగారు" అర్ధించింది.

చలం సగం కాలిన చుట్టను పక్కకు విసిరి ఆమెను దగ్గరకి తీసుకుని ప్రేమతో తల నిమిరి "శంకర్ నాయక్ గాడి కూతురివ? మరి ఇంతకాలం నా కొట్టుకు రాలేదేంటే? దా....నీకేం కావాలో అట్టుకెళ్లు. నీ పేరేంటే?" అంటూ ఆ జాకెట్ మీద చేయి వేసి నిమిరాడు.

"తార" చిగురుటాకులా ఉలిక్కిపడి దూరం జరిగింది. చీకటి పడితే ఎవ్వరూ ఉండరు. ఆమె సంచిలో బియ్యం కొలిచి వేసిన తరువాత మళ్లీ దగ్గరకి లాక్కుని తొడలు నిమురుతూ మాటల్లోకి దిగాడు.

పేదింటి ఆడాళ్లు అరువుకు వచ్చినప్పుడు కరువు తీరేలా నొక్కడం అతని అలవాటు. మరి అందంగా ఉంటే వాళ్ళ ముడి సరుకులు పిండి – పిండి సరుకుకు ఇస్తాడు. అది తారకు తెలియక వచ్చింది. ఇప్పుడు తెలుసుకుంది. ఆమెలో భయం మొదలైంది. పారిపోవాలని ఉంది. కానీ సరుకు కూడా ముఖ్యమే. సరుకులు తీసుకుని త్వరగా బయలుదేరేందుకు చూస్తోంది.

చలం కొట్టు తలుపులు మూసి ఆమెను వాటేసుకున్నాడు. తాండలో బూతు మాటలు విన్నది. కాని దాని గురించి తెలీదు. జరగరానిదేదో జరుగుతుందని సరుకులు వొద్దని పారిపోవడానికి ప్రయత్నించింది. అతను బలవంతంగా లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆమె భయంతో అరుస్తోంది. కొట్టు ఊరి చివరి ఒంటరిగా ఉంది. ఎవరూ రారనే ధైర్యంతో పేట్రేగిపోతున్నాడు. కేకలు ఆగలేదు.

అదే దారిలో వెళుతున్న రత్నంబాబు సైగరెట్ కోసం కొట్టు ముందు కార్ ఆపాడు. తలుపు తట్టాడు. ఆడ కేకలు వినిపించాయి. పరిస్థితి అర్ధం అయ్యింది. ఒక్క తన్నుకు చెక్క తలుపు పెళ పెళ విరిగింది.

పరిస్థితి ఇంకా బాగా అర్ధం అయ్యింది. చలంను ఒక్క తన్ను తన్నాడు. అంతే! బతుకు జీవుడా అన్నట్లు కొట్టు వదిలి పారిపోయాడు. ఈస్ట్ గోదావరి మకుటం లేని మహారాజులా ఏలుతున్న కోటీశ్వరుడు జగపతిబాబు ఏకైన వారసుడు రత్నం. రత్నంకు కోపం వస్తే గోదావరి నది రక్తంతో ప్రవహిస్తుంది. అతని వాక్కు అక్కడి వాళ్లకు చెక్కని శిలా శాసనం. ఆ విషయం ఆమెకూ తెలుసు.

ఎందరో అమ్మయిలతో బంతాట ఆటాడుకున్న అతను కొత్త రకం పూబంతిని చూశాడు. ఆమె అందాలు చూసి రత్నం అవాక్కయ్యాడు. ఆ అందాలు వర్ణించేందుకు తెలుగు భాషలో తగిన పదాలు లేవు. కవులూ లేరనుకున్నాడు. ఆమె అందానికి నీలికళ్లు వన్నె తెస్తున్నాయి. ముత్యాల లాంటి పళ్ల వరుసపైన లేత ఎర్ర పెదాలు మరింత ఆకర్షనీయంగా వున్నాయి. అలాంటి అరుదైన అందగత్తెలు శతకోటిమందిలో ఒక్కరుంటారు.

"నీ పేరేంటీ?" కొట్టులోంచి సిగరెట్ ప్యాకెట్ తీసుకుని, ఓ సిగరెట్ వెలిగిస్తూ అడిగ్గాడు.

"తార..." లేడి బెదురు చూపులు చూస్తు చెప్పింది. ఆమె మాట తేనె ఊట. కావాలని మళ్లీ అడిగాడు. చెప్పింది. కన్నె కోకిల తొలిసారి గొంతు విచ్చుకుని కూసినంత తీయగా వుందా స్వరం.

''నేను ఎవరినో తెలుసా?'' ధీమాగా అడిగాడు.

ఆమె దీనంగా చేతులు జోడించి ''నా మానం కాపాడిన దేవుడు'' కృతజ్ఞతాపూర్వకంగా అన్నది.

అతను మురిసిపోతూ ''నేను దేవుడిని కాదు. రాక్షసుడిని. రత్నంబాబుని'' అన్నాడు.

ఆమె ఉలిక్కిపడి నాలుగు అడుగులు దూరం వేసింది. 'కనిపించిన ఆడదానినల్లా అనుభవించే గొప్పింటి బిడ్డా రత్నంబాబు' అని విన్నది. నేడు చూస్తోంది. నక్క నుంచి తప్పిచ్చుకుని పులి గుహలో పడ్డ కుందేలులా భయంగా చేస్తోందో.

అంతే! ఆమె గజగజ వణుకుతోందో. ఆమె మోకాళ్లు మూత్రంతో తడవడం అతను గమనించి ''బయపడకు. నిన్నేమీ చేయను. ఎక్కడుంటావు?'' అడిగాడు.

''మీబోటి పెద్దకులం వాళ్ళు అడుగుపెట్టలేని దళితవాడలో బాబుగారు. తాండాలో'' ఎందుకైనా మంచిదని తానూ అంటరాని దానినని ముందే చెప్పింది. ఇక అంటుకోదని చిన్నా ఆశ. కానీ కామాంధులకు ఇలాంటి విషయాలలో అంటరానితనం పాటించారని తెలియదు.

వివరాలు అడిగి తెలుసుకున్నాడు. పేదరికం ఒక్కటే ఆ అమ్మాయికున్న లోపమని, శాపమని అర్ధమయ్యింది. కారు ఎక్కమన్నాడు.

ఆమె మళ్లీ బెదురు చూపులు చూసింది. ఆమె భయం పోగొట్టి కారులో ఎక్కించుకుని ఊరవతల విసిరి పారేసినట్లు ఉన్న దళితుల వాడాలో ఉన్న తాండకు మొదటిసారి వెళ్లాడు.

అగ్రవర్ణాల నీడ కూడా సోకని పూరిగుడిసేలా తాండలోకీ రత్నం రాగానే సూర్యుడు పడమరలో ఉదయించినట్లు గుసగుసలాడారు. లంబాడీలు సంతోషంతో పులకరించారు. అందరూ నిరుపేదలే. రత్నంను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Udayam+Leni+Ratri**

* * *